
క్లుప్తంగా

ప్రశాంతంగా ఎన్‌సీసీ 'ఏ' పరీక్ష


ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): ఎన్‌సీసీ కాకినాడ డివిజన్ పరిధిలో శనివారం ఏ సర్టిఫికెట్ పరీక్షను నిర్వహించారు. గ్రూప్ కమాండెంట్ వివేక్ సావన్ గౌడె, కల్నల్ సవ్యసాచి దాస్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పరీక్షకు జెడ్పీ హైస్కూల్ నవర, కాకినాడ పీఆర్‌జీ బాలుర ఉన్నత పాఠశాల, గాంధీనగర్ మహాత్మగాంధీ మున్సిపల్ హైస్కూల్, సర్పవరం జెడ్పీ హైస్కూల్ లో ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్న 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణలో సుబేదార్ విజయ్‌ప్రకాష్, హవాల్దార్ నాయిడు, దిలీప్ పున్, టీఓలు అనిత, రమ, భవాని, జీవీవీ ప్రసాద్ సహకరించారు.

రామకృష్ణ సేవా సమితికి వితరణ


రామకృష్ణ సేవా సమితికి చెక్కును అందజేస్తున్న సూర్యనారాయణ తదితరులు

కాకినాడ సిటీ: కాకినాడ శాంతినగర్‌లోని రామకృష్ణ సేవా సమితికి లయన్స్ క్లబ్ (ఎలైట్) సభ్యులు శనివారం రూ.36 వేలు చెక్కును అందజేశారు. జిల్లా లయన్స్‌క్లబ్ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెచ్‌ఐవీ సోకిన పిల్లలకు పౌష్టికాహార కిట్ల నిమిత్తం ఈనెల వితరణ చేసేందుకు రూ.36 వేలు చెక్కును వారు సమితి అధ్యక్షులు వివిఎల్ గాంధీకి అందించారు. ఎలైట్ ప్రెసిడెంట్ ఎస్‌వీ సుబ్రహ్మణ్యం, మంజూరి విశ్వేశ్వరరావు, కేఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. సమితికి ఎలైట్ సభ్యుడు మంజూరి విశ్వేశ్వరరావు తన వంతు విరాళంగా రూ.5 వేలు నగదును అందించారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర


కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బోట్‌క్లబ్: కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం స్థానిక పద్మనాభనగర్, రంగయ్యనాయుడు వీధి ప్రాంతాల్లో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్పొరేషన్ కార్యదర్శి ఎం.ఏసుబాబు పర్యవేక్షణలో వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి పథకాలు, ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అభివృద్ధికి పునరంకితమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల గావ్ చలో

కరప: మండలంలోని వేళంగిలో బీజేపీ శ్రేణులు గావ్‌చలో చేపట్టారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుట్టా వీరప్రసాద్ గాంధీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్తులకు వివరించి, ఆ వివరాలతో ఉన్న క్యాలెండర్‌ను అందజేశారు. అనంతరం బీజేపీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొండా వెంకన్నారావును కలిసి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

జాతరలా పట్టాల పండగ

- నెరవేరిన లబ్ధిదారుల ఎదురుచూపులు
- పేదల కల నెరవేర్చిన ఎమ్మెల్యే
- మెగా టౌన్‌షిప్‌గా జనన్న కాలనీలను తీర్చిదిద్దుతామని కన్నబాబు భరోసా


పట్టాల పండగకు పెద్ద ఎత్తున హాజరైన లబ్ధిదారులు


కాకినాడ అర్బన్ డివిజన్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్: పాలకుడు పేదల పక్షపాతి అయితే ప్రజలు సంతోషంతో ఉంటారని రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రుజువు చేసింది. కనీవినీ ఎరగని రీతిలో నవ రత్న సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ బాటలు వేశారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రజలకు అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందించడంలో విజయవంతమయ్యారు. నియోజకవర్గ చరిత్రలో మైలు రాయిగా 31 వేల మంది అక్క చెల్లెమ్మల సొంతింటి కలను నెరవేర్చారు. నేమాం, తిమ్మాపురం, పండూరు, గురజనాపల్లి, నడకుదురు, కరప తదితర గ్రామాలను తలపింపజేసేలా జగనన్న కాలనీలు వెలిశాయి. నియోజకవర్గ పరిధిలోని కాకినాడ అర్బన్‌లో ఉన్న 1, 2, 3, 42, 47, 48, 49, 50 డివిజన్లలోని లబ్ధిదారులకు ఇప్పటి వరకూ 5224 పట్టాలు అందించారు. శనివారం కాకినాడ జేఎన్‌టీయూ ఎదురుగా ఖాళీ స్థలంలో ప్రత్యేక శిబిరంలో జాతరను తలపించేలా పట్టాల పండగను ఎమ్మెల్యే కన్నబాబు నిర్వహించారు. డివిజన్ల వారీగా కౌంటర్లను ఏర్పాటు చేసి అక్కడే పట్టాలు అందించారు. ఒకటో డివిజన్‌లో 44మంది, 2వ డివిజన్‌లో 32 మంది, 3వ డివిజన్‌లో 24 మంది, 42వ డివిజన్‌లో 313 మంది, 47వ డివిజన్‌లో 535 మంది, 48వ డివిజన్‌లో 646 మంది, 49వ డివిజన్‌లో 798 మంది, 50వ డివిజన్‌లో 420 మంది లబ్ధిదారులు ఎమ్మెల్యే కన్నబాబు, కలెక్టరు కృతికాశుక్లా, అధికారులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు.

విలువైన ఆస్తిని జగనన్న హక్కుగా ఇచ్చారు



విలువైన స్థలాన్ని జగనన్న తమకు హక్కుగా ఇచ్చారు. ఇద్దరు అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసి అద్దె ఇంటిలో ఉండలేక ఇబ్బంది పడుతున్న తమకు అండగా సొంతిల్లు నిలువనుంది. పట్టా తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

– పాలిక సీత, 42వ డివిజన్ టీచర్స్ కాలనీ, కాకినాడ

సీఎం, ఎమ్మెల్యే రుణం తీర్చుకుంటాం



తమ కుటుంబానికి సొంతింటిని సీఎం జగనన్న, ఎమ్మెల్యే కన్నబాబు అందించారు. వారి రుణం త్వరలో తీర్చుకుంటాం. అండగా ఉంటాం. పట్టా తీసుకున్నందుకు హ్యాపీగా ఉన్నాం.

– సంకు సుధారాణి, స్వామినగర్, 42వ డివిజన్, కాకినాడ

విగ్రహప్రతిష్ఠకు సన్నాహక పూజలు


గోపూజ చేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు

కాకినాడ: స్థానిక సాంబమూర్తినగర్ బాలవెంకటేశ్వరనగర్‌లో పూర్తి రాతికట్టడంతో నిర్మిస్తున్న శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ కోసం సన్నాహక పూజలను అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 14వ తేదీన విగ్రహప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో ప్రముఖ ఆగమపండితుల సమక్షంలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు అత్యంత భక్తిప్రదంగా పూజలు చేస్తున్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం ప్రముఖ పండితుల సమక్షంలో యాగాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ఈ ఆలయాన్ని రూ.4 కోట్ల సొంత నిధులతో నిర్మిస్తున్నట్టు చెప్పారు.

లయన్స్ విజన్ సేవలు అభినందనీయం

కాకినాడ రూరల్: లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ సేవలు అభినందనీయమని లయన్స్ జిల్లా గవర్నర్ వేలూరి సూర్యనారాయణ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నిత్యావసర సరుకులతో పాటు మహిళలకు కుట్టు మెషీన్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎం.విశ్వేశ్వరరావు, ఎం.శాస్త్రి, ఎస్.శ్రీదేవి రెడ్డి, బి.శ్రీవాణి, ఎం.రమాసుందరి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాకినాడ రూరల్: మండలంలోని కొవ్వూరు గ్రామానికి చెందిన ఆవుపాటి ఆచార్యులు (64) కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఇంద్రపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 6న రాత్రి ఇంట్లో స్టౌ గ్యాస్ ఆన్ చేసి ఆలస్యంగా వెలిగించడంతో మంటలు వ్యాపించి ఆచార్యులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఏఎస్సై భీష్మ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగి ఆత్మహత్య

కాకినాడ రూరల్: మండలంలోని సూర్యారావుపేట న్యూ ఎన్టీఆర్ బీచ్‌లో కాకినాడ రామారావుపేటకు చెందిన కాండ్రేగుల శ్రీనివాస్ (35) ఆత్మహత్య చేసుకున్నాడు. తిమ్మాపురం పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ సుబ్బయ్య హోటల్ సమీపంలో కిళ్లీ బడ్డీ నిర్వహించుకునే శ్రీనివాస్ శుక్రవారం మధ్యాహ్నం బయటకు వెళ్లి వస్తానని తండ్రిని దుకాణంలో కూర్చోబెట్టారు. సూర్యారావుపేట బీచ్ వద్దకు చేరుకుని తనతో పాటు తెచ్చుకున్న పురుగు మందు తాగాడు. స్థానికుల సమాచారం మేరకు అతని మృతదేహాన్ని శనివారం తిమ్మాపురం పోలీసులు గుర్తించారు. తొలుత గుర్తుతెలియని వ్యక్తిగా భావించారు. సాయంత్రానికి మృతుని వివరాలు లభ్యమయ్యాయి. శ్రీనివాస్ వెల్డింగ్ పనులు చేసుకుని జీవనోపాధి పొందేవాడు. రెండేళ్ల కిందట ప్రమాదానికి గురవ్వడంతో అప్పటి నుంచి వెల్డింగ్ పనులు మాని కిళ్లీ బడ్డీ నడుపుకొంటున్నాడు. అప్పులు, అనారోగ్యం కారణంగానే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతునికి భార్య వెంకట సాయిదుర్గా, నాలుగేళ్ల పాప ఉన్నారు. ఎస్సై రవీంద్ర బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేయూత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

బాలాజీచెరువు: చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం దంపతుల సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జీజీహెచ్ వద్ద వారు చేస్తున్న నిత్యాన్నదానం వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఈ శిబిరం నిర్వహించారు. అలాగే మోటివేటర్ బ్రదర్ షఫీతో ఓ యువతా మేలుకో అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, అలీం మాట్లాడుతూ యువతీ యువకులు సామాజిక సేవలో ముందున్నప్పుడే సమాజంలో రక్తం కొరతతో ఇబ్బంది పడేవాళ్లు, ఆకలితో అలమటించేవాళ్లు లేకుండా చేయగలమన్నారు. శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం రిబ్బన్ కత్తిరించి రక్తదాన శిబిరం ప్రారంభించారు. తలసేమియా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ మెగా రక్తదాన శిబిరంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. బ్రదర్ షఫీతో నగరంలో దాదాపు 300 మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రక్తదాతలను, ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేస్తున్న చేయూత టీమ్‌ను అభినందించారు. రెడ్ క్రాస్ వైస్ చెర్మన్ రామారావు, రోటరీ ప్రెసిడెంట్ రవికృష్ణ, స్వామి డెవలపర్స్ అధినేత స్వామి, ఇనోదయ హాస్పిటల్స్ ఆదిత్య సోల్ మేట్స్ గ్రూప్ అధినేత అజయ్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ధరణీ కన్‌స్ట్రక్షన్స్ రమణారావు చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



కాకినాడ రూరల్: పని నిమిత్తం కాకినాడ భానుగుడి సెంటర్‌లోని అయ్యప్ప గుడి సెంటరు నుంచి శుక్రవారం రాయుడుపాలెం సిద్ధార్థ నగర్ వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి అస్వస్థతకు గురవ్వడంతో తోటి కూలీలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు సర్పవరం పోలీసులు తెలిపారు. మృతుడి వయసు సుమారు 55 సంవత్సరాలు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబర్లు 94407 96554, 98665 93958కు సంప్రదించాలని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ శనివారం తెలియజేశారు.

అంగన్‌వాడీల అభినందన సభ

కాకినాడ సిటీ: స్థానిక ధర్నా చౌక్ వద్ద అంగన్‌వాడీల అభినందన సభ శనివారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషు బాబ్జీ పాల్గొని 42 రోజులు చేసి పోరాటం కార్మికోద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. ఒక్క రూపాయి నష్టపోకుండా సమ్మె కాలపు వేతనాలు చెల్లించేలా విజయం సాధించిందన్నారు.

నేటి నుంచి భావనారాయణుని తిరునాళ్లు


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మన్ పుల్ల నారాయణరావు, ఈఓ భీమశంకరరావు

కాకినాడ రూరల్: మాఘ మాసం వచ్చిందంటే.. సర్పవరం భక్త జన సంద్రంగా మారుతుంది. ఇక్కడ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో మాఘ ఆదివారం తిరునాళ్లు జరుగుతాయి. మహిళలు ఆలయ ప్రాంగణంలో ఆవు పిడకల నిచ్చెలిపై పాలను పొంగించి పరమాన్నం తయారు చేసి సూర్య భగవానుడికి నైవేద్యంగా నివేదిస్తారు. ఈ ఏడాది ఐదు ఆదివారాలు వస్తుండడంతో భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. భారీగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. స్వామిని దర్శించుకుంటే 108 నారాయణ క్షేత్రాలను దర్శించుకున్నంత ఫలం వస్తుందని భక్తులు విశ్వసించడంతో అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ పుల్ల నారాయణరావు, ఈఓ జొన్నాడ భీమ శంకరరావు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ 11న మొదటి తిరునాళ్లు, 16న రథ సప్తమి, 18న రెండో తిరునాళ్ళు, 20న భీష్మ ఏకాదశి, 24న మాఘ పౌర్ణమి, 25న మూడో ఆదివారం, స్వామి వెలసిన రోజు, మార్చి 3న నాల్గవ, 5న ఐదవ ఆదివారం తిరునాళ్ళు జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 29 నుంచి మార్చి 9 వరకు ద్రవిడ అధ్యయన ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. భక్తుల సహకారంతో మాఘ ఆదివారం రోజుల్లో ఉచిత అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. సమావేశంలో సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, గ్రామ నాయకులు పుల్ల కోటేశ్వరరావు, చందు, ఆలయ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి


ప్రార్థన బహిరంగ సభకు హాజరైన క్రైస్తవులు, దళితులు, పాస్టర్లు

- ఎస్సీలకు మత స్వేచ్ఛ కల్పించాలి
- ఏఐపీఏ అధ్యక్షుడు సుధాకర్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఎస్సీలకు మత స్వేచ్ఛ ఇవ్వాలని ఆల్ ఇండియా ప్రేయర్ అప్పీల్ అధ్యక్షుడు, హైకోర్టు లాయర్ దొమ్మేటి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మెక్లారిన్ గ్రౌండ్స్‌లో సేవ్ సెక్యులరిజమ్, సేవ్ ఇండియా అనే నినాదంలో బహిరంగ ప్రార్థన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొలమూరి ప్రభాకర్, ఇమ్మానేయేల్ రాజు, పరంజ్యోతి, రాష్ట్ర వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి మడికి సోనియా, దాస్ అధ్యక్షుడు దొమ్మేటి రాజ సతీష్, సీవైఎఫ్ మూర్తి రాజు హాజరయ్యారు. సుధాకర్ మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కోరే దేశం అన్నారు. పాలకులు కుల, మత రహితంగా పేదలందరికీ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సోనియా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ లౌకికవాద పార్టీ అని, సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందించారన్నారు. ఎన్నికల్లో ఇటువంటి లౌకిక వాద ముఖ్యమంత్రిని ఎన్నుకోవల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సభలో సుమారు 2000 మంది పాల్గొని ప్రార్థనలు చేశారు. పాస్టర్ ఫిలిప్స్, ఆనంద్, ఎస్ఎస్ రావు, ప్రేమానందం, అబ్రహం, జోసఫ్ ఎడ్వర్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రహదారికి శంకుస్థాపన


రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు, కమిషనర్ వెంకటరావు తదితరులు

కాకినాడ రూరల్: కాకినాడలో భానుగుడి జంక్షన్ నుంచి ఆశ్రమ పబ్లిక్ స్కూల్ సెంటర్ వరకు మెయిన్‌రోడ్డును స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నట్టు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.9 కోట్లతో చేపట్టనున్న పనులకు శనివారం ఐటీఐ సమీపంలో మెయిన్‌రోడ్డును ఆనుకుని ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కన్నబాబు ఆవిష్కరించారు. రహదారి పొడవున గ్రీనరీ, బస్ స్టాప్, ఆధునిక బాత్ రూమ్‌లు తదితర వాటిని ఏర్పాటు చేస్తారన్నారు. కాకినాడ అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, తనతో పాటు ఎంపీ వంగా గీత, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కాకినాడ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కమిషనర్ వెంకటరావు, ఏడీసీ నాగ నరసింహారావు, ఎస్ఈ సత్యకుమార్, డీఈ వెంకట్రావు, ఏఈ రమేష్, సివిల్ సప్లయిన్ డైరెక్టరు జమ్మలమడక నాగమణి, కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జేఎన్‌టీయూకే వీసీ మెంబరు బెజవాడ సత్యనారాయణ, పార్టీ నేత గోపుశెట్టి బాబ్జీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్, మాజీ కార్పొరేటరు ఐ.శ్రీను, రాజారపు కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి ట్రస్ట్ ద్వారా చేయూత


ఆటో యూనియన్ కార్మికులను పరీక్షిస్తున్న వైద్యులు

కాకినాడ: ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదవర్గాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ ఆర్గనైజర్ కర్రి వీర్రెడ్డి (చినబాబు) పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురంలోని ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో శనివారం నగరంలోని 22 ఆటో యూనియన్లకు చెందిన కుటుంబాలకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పిఠాపురంలోని కంటి ఆస్పత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ట్రస్ట్ అధ్యక్షుడు వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ పాలిటెక్నిక్ & Inter, Maths కోచింగ్ కలదు. Wanted Teachers. Cont.: Sri Sahitya School, Turangi, Kakinada. ✆ : 98485 99278 [R-243]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2395]

HOME TUTION

■ Inter Mathematics (4 Papers), C.B.S.E +1, +2 Maths tution and home tution available in Sarpavaram and Kakinada. Contact ✆ : 73827 34492, 79935 55433 [R-1151703]

REAL ESTATE

■ రాజమండ్రి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇల్లు, ఇళ్ళ స్థలాలు, అపార్ట్మెంట్స్ పొలాలు కొనుటకు, అమ్ముటకు సంప్రదించండి. ✆ : 91216 27234 [R-6409]

FLAT FOR SALE

■ రాజమండ్రి హుకుంపేట చైతన్య నగర్‌లో మసీదు దగ్గర వెస్ట్ ఫేసింగ్‌గల న్యూ 3 BHK Flats గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ఫోన్: 98660 14747 [V-2396]

BUILDING FOR SALE

■ రాజమండ్రి రంభా ఊర్వశి దగ్గరలో సోమాలమ్మ గుడి వెనుక రెండవ వీధి కొత్తపేటలో 50 గజాల్లో East Facing మూడంతస్తుల బిల్డింగ్ (2 BHK+2BHK +1 Pent House) అమ్మబడును. ✆ 9989788262 [C-777494]

LAND FOR SALE

■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామంలో రోడ్డుకు చేర్చి 2 ఎకరాలు వంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9701379170 [G-8172]

■ 14AC Sandal Coconut Garden Nr RJY Airport Nandrada Dosaka Yalapally 2) 7AC Nr Bhimvaram Sivadevuni Chikkala. PH: 9502724444 [H-788425]

PLOT FOR SALE

■ రాజమండ్రి – కోలమూరు, ఉదయ్‌నగర్ లేఅవుట్‌లో 300 చ॥గ॥ S/W/F, E/F గల Plots అమ్మకమునకు కలదు. Cont: ✆ : 93979 00402 [R-1184327]

■ రాజమండ్రి దివాన్ చెర్వు దగ్గర BVC కాలేజ్ ప్రక్కన సువర్ణ భూమి లే అవుట్‌లో అన్ని సౌకర్యములతో సైట్లు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ : 94945 52267 & 94413 95925 [R-334]

■ Mumbai H/W Facing 2nd Bit @ Sadasivpet DTCP Plots & Sagar H/W Srisailam H/W DTCP & HMDA Plots. Between ORR-RRR. PH:8500166366 [HA-10850]

■ యానాం బైపాస్ దగ్గరలో డా॥ Y.S. రాజశేఖర్‌రెడ్డి గారి విగ్రహం దగ్గర చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన (20x60) 133 గజాల కమర్షియల్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్: 98665 89126 [V-2345]

■ పుణ్యక్షేత్రం నుంచి సంపత్‌నగర్ వెళ్ళే దారిలో ఇస్కాన్ మందిరం ప్రక్కన 470 గజాలు DTCP అప్రూవ్డ్ సౌత్ ఫేసింగ్ (మంచి కొలతల గల) స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్: 93916 64047 [V-2370]

COMMERCIAL SPACE FOR RENT

■ 100% వాస్తుతో కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెకు కలదు. బ్యాంక్, జ్యోవెలరీషాప్ బైక్, బట్టల షోరూమ్, హాస్పిటల్, మందులు, బేకరీ షాప్‌లకు అనువుగా వుండే స్పేస్ కలదు. సూర్య కాంప్లెక్స్ సూర్యనారాయణమూర్తి టెంపుల్ ఎదురుగా, మెయిన్ రోడ్, గొల్లమామిడాడ ✆ 81431 85666, 98492 50666 [C-777484]

TO-LET

■ కాకినాడ జవహర్‌వీధిలో గరల్స్ హైస్కూల్ ఎదురుగా, గోద్రెజ్ షోరూమ్ పైన శ్రీకృష్ణ కాంప్లెక్స్‌లో ఫస్ట్‌ఫ్లోర్ 8175 Sft., అద్దెకు ఇవ్వబడును. ✆ : 98482 94047, 98482 02556 [R-240]

TO-LET
కాకినాడ, SRMT మాల్ ఎదురుగా, మురళీధర్‌నగర్‌లో 2 BHK ఇండిపెండెంట్ S/F హౌస్.
ఓన్లీ హిందూ ఫ్యామిలీస్‌కి అద్దెకు ఇవ్వబడును.
Cell: 99495 33580, 99495 33080

WANTED LAND

■ MNC Company requires 10-100 acres of land for outright purchase in and around 30 kms radius of Tuni/Vizag A.P. Contact Archana Reddy. ✆ : 93911 26243 [R-6423]

SERVICES

■ జగదీశ్ బిల్డింగ్ లీకేజ్ వర్క్స్: బాత్‌రూమ్స్, స్లాబ్, వాటర్ ట్యాంక్స్, పగలకొట్టకుండా Apoxy కెమికల్స్‌తో చెమ్మ నివారించబడును. సంప్ర : ✆ : 94921 69483 [R-6422]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6414]

FOR SALE

■ కాయిన్స్, నోట్లు సేకరించే వారికి 200 దేశాల ఫారిన్ కరెన్సీనోట్లు, కాయిన్స్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి : ✆ : 98486 03079 [R-1171287]

BUSINESS OFFER

■ Unsecured Business, Industry Loans for Specially Ladies. Doctors, C.A.'S, Dairy, Poultry, Housing, Mortgage take over. Finance on Buildings ✆ : 70324 93394 [R-242]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1433]

■ స్త్రీ/పు, చిన్న పెట్టుబడితో ప్రాఫిట్ షేరింగ్ బిజినెస్ ద్వారా ప్రతి నెల 50,000/- ఆ పైన ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. 7013203996, 7981283606 [H-801479]

MACHINARY FOR SALE

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition For Sale Sri Devi Minerals. PH: 9952438688 [HA-9142]

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9121331666. [HA-899]

WANTED

■ Wanted Mathematics Faculty to teach 6th - 10th classes. Contact immediately. ✆ : 98597 02543, 85007 37977. Rajahmundry [R-6426]

■ గ్రామనివేదిక వారపత్రిక/టీవీ 14 యూట్యూబ్ ఛానల్ కొరకు ప్రతి మండలం నుండి పార్ట్ టైం విలేకరులు కావలెను. అమలాపురం లోకల్‌లో డీటీపీ / వీడియో ఎడిటర్ కావలెను. ✆ : 80087 69749 [R-1151666]

■ కాకినాడలో డాక్టర్ గారి వద్ద డ్రైవర్ కమ్ పి.ఏ గా పనిచేయడానికి వ్యక్తి కావాలి. గమనిక కాకినాడలో నివాసం ఉంటున్న వారికి మాత్రమే అవకాశం. కనీసం ఇంటర్ చదివి ఉండి. ఇంగ్లీష్ చదవడం, రాయడం రావాలి. పెళ్ళి అయ్యినవారు కావాలి. డ్రైవర్, పి.ఏ. రెండు పనులు చేయాలి. ✆ : 88861 29941 [R-1151702]

■ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో మార్కెటింగ్ చేయుటకు జిల్లాలో అన్ని మండలాలలో స్త్రీ/పు డిగ్రీ పాసైన వారు Age 25 to 35 కావలెను. జీతము 16,000 + Incentive Contact: ✆ : 97033 56888 [R-6415]

■ Wanted Health Insurance Sales Executives in East & West with 1 year. Experience & Degree. Salary : 20,000 to 25,000 + Incentive ✆ : 988 515 9888 [R-159]

■ రాజమండ్రిలో దస్తావేజులు టైపింగ్ చేయుటకు అనుభవం ఉండి తెలుగు అనుఫాంట్ టైపింగ్, ఇంగ్లీషు టైపింగు చేయగల DTP ఆపరేటర్ కావలెను. ✆ : 98494 20405, 99491 04071 [R-4683]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూం+భోజనం HYD. PH: 7995365999. [HA-1207]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ అవులను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13030]

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ Hyd, 24గం॥లు వృద్ధులు, పేషెంట్లు, పిల్లలను చూసుకొనుటకు, ఇంటి/వంట పనికి స్త్రీ/పులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం + జీ:16,000/- ఫోన్: 8977841099/ 8985115277 [H-787777]

■ హైదరాబాద్ ఇంట్లో ఉంటూ వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ఏరియా సికింద్రాబాద్, బోయిన్‌పల్లి. సంప్ర: 7013046377. [HA-384]

■ హరేకృష్ణ హోంకేర్, విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం : 16K ✆ 96405 28899, 98489 99184 [B-673]

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటి Age: 25 years - 45 yrs ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం + ESIC + PF కలవు. ✆ 91000 28528 [G-1436]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167515]

■ ఈ నెల 3వ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి, వంట పనులు చేయుటకు ఆడమనిషి కావలెను. అమెరికా విజిటింగ్ వీసా కలిగినవారు మాత్రమే సంప్రదించగలరు ✆ 92904 15199 [B-790484]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం + జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (M/F) కావలెను. అర్హత : ఇంటర్ to డిగ్రీ. ఆఫీస్ : J.N Road, రాజమండ్రి. ఫోన్: 88863 23725 [V-786714]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి 4 సం॥ల పాప పనులు చేయుటకు 20 నుండి 45 సం॥లు గల ఏ బాదర బందీలేని స్త్రీ కావలెను. నెల, నెలా పెన్షన్ కలవారు సంప్రదించవద్దు. ✆ : 86395 44676, 90638 51568 [R-232]

■ పనిమనిషి కావలెను. హైదరాబాద్‌లో డాక్టర్స్ కుటుంబానికి ఇంట్లోనే ఉండి వంట పని మరియు చిన్నపిల్లలను చూసుకొనుటకు 18 నుంచి 30 ఏళ్ళలోపు గల స్త్రీ కావలెను. జీతం : 15,000/- ఫ్రీ భోజనము, వసతి కలదు. వివరాలకు డి.బాలజీ : 92469 69042, 98481 75211 [V-2393]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ Wanted Male Office Assistants, Qualification Tenth, Age Limit: 30 to 40 years. Salary: 10000/- and Female Telecallers, Salary: 10000/- Location: Rajahmundry. Contact: 92487 33370 [G-5047]

■ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులోని ప్రత్యేక దివ్యాంగుల పునరావాస ఆశ్రమం హృదయాలయం వద్ద ఉండి పనిచేయుటకు కావలెను. వంట మనుషులు (3) : జీతం 12,000/-, వార్డెన్లు (3) – జీతం 15,000/-, ఆయాలు (2) : జీతం 15,000/-, స్వీపర్లు (2) : జీతం 10,000/-, సంప్ర. 93912 05369, 94409 42148 [P-2788]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.